మల్కాజిగిరి: అల్వాల్‌లోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా కార్యదర్శి మణిక్యారెడ్డి


జవహర్‌నగర్: బృందావన్‌కాలనీలో గణనాథుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు


ఉప్పల్: నాచారం ఎర్రకుంటలోని మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

రామంతాపూర్ డీమార్టు వద్ద గణపతి లడ్డూను రూ.6.80లక్షలకు కైవసం చేసుకున్న శివానంద్

మల్కాజిగిరి: అల్వాల్ సర్కిల్ మంగపురం కాలనీలో రూ.4,17,511 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న గన్నమనేని గోపాల్‌రావు

వినాయకా..వీడ్కోలిక

- నవరాత్రిఉత్సవాలు ముగింపు
- ప్రశాంతంగా వినాయకుడి శోభాయాత్ర
- పలు చెరువుల్లో విగ్రహాలు నిమజ్జనం
- గణపతికి ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,మల్లారెడ్డి పూజలు
- పలుచోట్ల భక్తులకు అన్నదానం

ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలో నవ రాత్రి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భం గా స్వామివారికి భక్తులతో పాటు ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజ శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డిప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు చోట్ల స్వాగత వేడుకలు ఏర్పాటు చేసి ఘనంగా స్వాగతం పలి కారు.ఆయా ప్రాంతాల్లో భక్తులకు కోసం తాగునీరు, అల్పా హారం, అన్నదానం చేశారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను భారీగా ఊరేగించి ఆయా చెరు వుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా డీజే మోతలతో యువత చిందులు వేస్తూ ఉత్సాహంగా ఆదిదేవుడికి వీడ్కోలు పలికారు. పలు చెరువుల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా అధికారులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీగా పోలీసు బందోబస్తును నిర్వ హించారు.నిమజ్జనం సందర్భంగా ఉప్పల్, కాప్రా, ఏదులా బాద్ చెరువుల వద్ద సందడి నెలకొంది.

కాప్రా చెరువు వద్ద ఏర్పాటు చేసిన మినీపాండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

అల్వాల్ చెరువులో వినాయకుల నిమజ్జనం

మల్కాజిగిరి: అల్వాల్ సర్కిల్ హెచ్ఎంటీ ఆఫీసర్స్ కాలనీలో రూ.2.79లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న జీ.వనితామహేందర్ రెడ్డి

కీసర: చీర్యాల్‌లోని ఎన్‌జేఆర్ కాలనీలో రూ.2.8లక్షల లడ్డూను కైవసం చేసుకొన్న మెట్టు శ్రీకాంత్‌రెడ్డి

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ బీకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.2.5లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న గుండా నిరంజన్

మల్కాజిగిరి: అల్వాల్ సర్కిల్ మంగపురం కాలనీలో రూ.2,36, 116 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న మునుగోటి శైలజ

ఉప్పల్: వెన్నలగడ్డ చెరువులో నిమజ్జనానికి గణనాథుడిని తీసుకెళ్తున్న భక్తులు

ఉప్పల్:నిమజ్జనంలో భాగంగా నృత్యం చేస్తున్న యువతులు

కీసరలోని గణపతి పూజలో పాల్గొన్న భక్తులు

మల్కాజిగిరి మారుతీనగర్‌లో రంగా లింగమయ్య ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ

మల్కాజిగిరి చౌరస్తా నుంచి గణనాథుడికి నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

రామంతాపూర్ ప్రధాన రోడ్డులో భక్తులకు అల్పాహారంగా పూరీలు పంపిణీ చేస్తున్న గజానంద్ సేవాసమితి ప్రతినిధులు.

నేరేడ్‌మెట్: యాప్రాల్‌లో విఘ్నేశ్వరునికి పూజలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

నేడు కుషాయిగూడకు కేటీఆర్ రాక

కాప్రా, సెప్టెంబర్ 17: కుషాయిగూడలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం సాయంత్రం 6 గంటలకు వినాయక పూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు కానున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొ రేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు, మహిళలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

రేపటి నుంచిఎస్‌జీఎఫ్ కీసర జోనల్ స్థాయి క్రీడలు

కాప్రా, సెప్టెంబర్ 17: స్కూల్‌గేమ్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కీసర జోనల్ స్థాయి క్రీడలు జడ్పీ ఉన్నత పాఠశాల కుషాయిగూ డలో ఈ నెల 19,20 తేదీల్లో జరుగుతాయని ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ డి. ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కీసర, కాప్రా మండలాల ప్రభుత్వ, ప్రభుత్వగుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల బాల బాలికలకు 14 సంవత్స రాలు, 17సంవత్సరాల్లోపు విభాగాలలోవారికి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించి, వాటిద్వారా ఎంపికలు నిర్వహించబడుతాయని అన్నారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు పంపబడుతారని, ఆసక్తికలిగిన క్రీడాకారులు ఒరిజినల్ బోనఫైడ్ మీద పీఈ ఎన్ నెంబర్‌తో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో ఈనెల 19న ఉదయం 9 గంట లకు జడ్‌పీహెచ్‌ఎస్ కుషాయిగూడలో రిపోర్టు చేయాలని అన్నారు. వివరా లకు డి.ప్రభాకర్ జోనల్ సెక్రటరీ, పీ.డీ, జడ్పీ హెచ్‌ఎస్ కుషాయిగూడను 9948263609 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరారు.

విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి

నాగారంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న మల్లారెడ్డిని సత్కరిస్తున్న న్విహకులు

పీర్జాదిగూడ, సెప్టంబర్17: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞ మ హోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యజ్ఞంతో పాటు గణపతిపూజ, యజ్ఞమహోత్సవం తదితర పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, విశ్వకర్మ బందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నాగారంలో ...

మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భాగంగా కీసర మండల విశ్వబ్రాహ్మణ సంఘం కుటుంబ సభ్యులు యజ్ఞంలో పాల్గొని విరాట్ విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యఅతి థిగా విచ్చేసిన మేడ్చల్ ఎమెల్యే చామకూర మల్లారెడ్డిని శాలువాతో సత్క రించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నేతలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి

కీసర, సెప్టెంబర్ 17: తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మేడ్చల్ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు నల్ల వెంకట్‌రెడ్డి సూచించారు. ఆదివారం కీసర ప్రధాన చౌరస్తాలో ప్రమాద బీమా ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. కీసరలోని తపాలా కార్యాలయంలో సంవత్సరానికి రూ.755 గాను రూ.555 చెల్లిస్తే ఆరోగ్య బీమా పథకాలు వర్తిస్తాయన్నారు.

రేవంత్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

- రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ ఆగ్రహం
- పలు చోట్ల తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం
- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, తెలంగాణవాదులు

జవహర్‌నగర్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ లలితాయాదవ్, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి

కాప్రా, సెప్టెంబర్ 17: నగరంలోని సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించ డాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా నిరసన తెలుపుతూ మంగళ వారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆందో ళన చేపట్టారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నేతృత్వంలో కార్పొరే టర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశ్యంతోనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తెలంగాణ తల్లికోసం కేటాయించిన స్థానంలో ఏర్పా టు చేసి తెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచారు.తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్ప డం ఖాయమన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేం దర్‌రెడ్డి, మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

- **జవహర్‌నగర్:** తెలంగాణ ఆస్తిత్వంతో పెట్టుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ సమాధే అవుతారని, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే స్థలంలో రాజీ వ్‌గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గుమాలిన చర్య అని కార్పొరేటర్ మేక లలితా యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జవ హర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రధాన చౌరస్తాలో కార్పొరేటర్ మేక లలితాయా దవ్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో జవహర్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పిన్నొజు సుధాకర్‌చారి, నాయకులు అహ్మద్‌పాషా, మహేష్, బాల రాజ్, కుమ్మరి నర్సింహ, ఖాసీమ్, జలందర్, భాస్కర్, ఎల్లస్వామి, సంతోష్, రఫిక్, రాజుగౌడ్, కుమార్, యాదలక్ష్మి, విమల తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: తెలంగాణ భవన్‌లో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన కార్పొరేటర్ బన్నాల

- **పీర్జాదిగూడ:** తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మేడిపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్‌పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నా ల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణభవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రవీ ణ్ ముదిరాజ్,కొండల్‌రెడ్డి,జగన్,బాలు,ఆకాష్, శ్యామ్, నరేందర్‌పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఫైనాన్స్ వ్యాపారి మృతి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 17: మద్యం మత్తులో ఫైనాన్స్ వ్యాపారి మృతి చెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం.. మిడ్డేపల్లి రాజేందర్(45), అతడి స్నేహితుడు మాణిక్యంతో కలిసి బోరబండలోని కబీర్‌నగర్‌లో కిరాయి ఇంట్లో ఉంటున్నారు. ఇద్ద రికీ వివాహం కాకపోవడంతో బ్యాచిలర్స్‌గానే ఉన్నారు. తెలిసిన వారికి ఫైనాన్స్ ఇస్తూ.. డబ్బులు వసూలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బాలా జీనగర్‌లోని ఆర్ఎంపీ డాక్టర్ పెంటాచారికి లక్ష రూపాయలు ఫైనాన్స్‌గా ఇచ్చారు. పెంటాచారి డబ్బులు ఇవ్వకుండా తరచూ వాయిదాలు పెడుతూ వస్తున్నాడు. ఎలాగైనా అతడిని పట్టుకుని డబ్బులు వసూలు చేయాలని సోమవారం రాత్రి పెంటాచారి ఇంటికి వచ్చారు. అతడు రెండు రోజుల్లో డబ్బులు ఇస్తానని చెప్పగా.. ఇద్దరు కలిసి బయటకు వెళ్లి పక్కనే ఉన్న గల్లీలో రోడ్డుపై కూర్చొని మద్యం తాగారు. మత్తులో ఉన్న రాజేందర్ పక్కనే ఉన్న ఇనుప చువ్వపై పడ్డాడు. మాణిక్యం రాజేం దర్‌ను లేపడానికి యత్నించగా.. అతడిలో చలనం లేదు. వెంటనే 108లో ఫోన్ చేయగా.. వారు వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందా డని తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని క్లూస్‌టీం సాయంతో తనిఖీలు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. రాజేందర్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

మేడ్చల్ రూరల్/ఉప్పల్, సెప్టెంబర్ 17 : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దిన వేడుకలను హబ్సిగూడలోని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, లడ్డూలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, చంద్రమౌళి, రవీందర్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రవీణ్, శైలేష్‌రెడ్డి, రవీందర్, ఎల్లాచారి, గీత, స్రవంతి, నందా పాల్గొన్నారు.అదేవిధంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అంగన్‌వా వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్లను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి మోహన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, కిషన్, సురేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్17: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగ ళవారం ప్రణీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమి షనర్ నాగమణి, డీఈ చిరంజీవులు, కౌన్సిలర్ గురువెళ్లి వెంకటరమణ, నాయ కులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ

ప్రజాపాలన దినోత్సవంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్17(నమస్తే తెలం గాణ): మహనీయుల అసమాన త్యాగల ఫలి తమే నేటి తెలంగాణ రాష్ట్రం అని, ఆ పోరాట పటిమనును స్ఫూర్తిగా తీసుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్ ఆవరణలో మంగళ వారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమ స్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పథకాలు అర్హులైన వారంద రికి అందించేలా అధికారులు సహకరించాల న్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకా రుల పాడిన తెలంగాణ జాతీయ గీతాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్ర మంలో డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు విజ యేందర్‌రెడ్డి, రాధికా గుప్తా, డీఆర్వో హరిప్రియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్ప ల్,మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు డివిజన్‌లలో కాంగ్రెస్,బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను పోటా పోటీగా తెలంగాణ విమోచనం, తెలంగాణ ప్రజాపాలన పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యా లయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్క రించారు.అలాగే పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పరిధిలో స్వచ్ఛతా హీ సేవా – 2024 కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మేయర్ మేయర్ తోటకూర అజయ్ యాద వ్‌చ కమిషనర్‌నర్లు త్రిశేశ్వర్‌రావు, రామ లింగం నాయకులు, సిబ్బందిపరిసరాలను శుభ్రం చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

సఫిల్‌గూడ కట్టపైకి భక్తులకు అనుమతి నిరాకరణ

- పోలీసులతో ఉత్సవ సమితి నాయకుల వాగ్వాదం
- ధర్నా చేస్తామని హెచ్చరించడంతో ఎట్టకేలకు కట్టపైకి పోలీసుల అనుమతి

సఫిల్‌గూడ కట్టపై ఏసీపీ రమేశ్‌తో వాగ్వాదం చేస్తున్న ఉత్సవ సమితి నాయకులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17: సఫిల్‌గూడ కట్టపైకి భక్తులను అనుమతించకపోవడంతో భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు రుత్విక్, దాసన్, నవీన్, చందు పోలీసులకు ధర్నా చేస్తామని హెచరించడంతో ఎట్టకేలకు భక్తులను కట్టపైకి పోలీసులు అనుమతించారు. మంగళవారం రాత్రి మల్కాజిగిరి సర్కిల్ సఫిల్‌గూడ చెరువులో వినాయక నిమజ్జనం చూడడానికి వచ్చిన భక్తులను పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుకున్న భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు పోలీసులతో భక్తులను అనుమతించాని కోరారు. అయితే వాహనాలు తిరగడానికి ఇబ్బందుతు వస్తున్నాయని పోలీసులు చెప్పడంతో ప్రతి సంవత్సరం లేని ఇబ్బంది ఇప్పుడు ఏంటని ఏసీపీ రమేశ్‌తో వారు వాగ్వివాదం చేశారు. భక్తులను అనుమతించకపోతే సఫిల్‌గూడ చెరువులో నిమజ్జనానికి వచ్చే వినాయకులతో ధర్నా చేస్తామని హెచ్చరించడంతో తప్పని పరిస్థితుల్లో బారికేడ్లను తొలగించారు.